పోషకాహారంతోనే గర్భిణులకు ఆరోగ్యం

వాంకిడి : గర్భిణులకు గాజులు తొడిగిస్తున్న అంగన్‌వాడీ టీచర్ సువర్ణ,సరిత

సిర్పూర్ (టీ) : మాట్లాడుతున్న డీఎల్‌పీవో సురేశ్ బాబు

కాగజ్‌నగర్, మార్చి 22 : పట్టణంలోని నిజామొద్దీన్ కాలనీలో పోషణ పక్షోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో సురేఖ ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసన, గర్భిణులకు సీమంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనతకు గురి కాకుండ తీసుకోవల్సిన జాగ్రత్తలపై పేర్కొన్నారు. చిరు ధాన్యాల ప్రయోజనంపై వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్య లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, పుష్ప, ప్రనీత, శారత, సంధ్య, రాధ పాల్గొన్నారు.

సిర్పూర్(టీ), మార్చి 22 : పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సిర్పూర్(టీ) ప్రత్యేకాధికారి (డీఎల్‌పీవో) సురేశ్ బాబు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేం ద్రం-2లో గర్భిణులకు, బాలింతలకు పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన. సీమంతాలు చేశారు. ఆనంతరం డిఎల్‌పివో మాట్లాడుతూ గర్భిణులు చిరుధాన్యాలు, తమ పరిసరాల్లో లభించే ఆకు కూరలు, కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సిడిపివో విజయలక్ష్మీ, ఎంపీడీవో సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు అర్చన, ఉమాదేవి పాల్గొన్నారు.

బెజ్జూర్, మార్చి 22 : మండలంలోని అమరగొండ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్ వజ్రమ్మ పోషణ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలతో పాటు కిషోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సరఫరా అయ్యే పోషకాహారాలతో పాటు స్థానికంగా లభించే జొన్నలు, సజ్జలు రాగులు మొదలగు పోషక విలువలు ఉన్న పదార్థాలను తీసుకోవాలని సూచించారు. దీంతో గర్భిణులు, బాలింతలలో రక్తహీనత తగ్గి ఆరోగ్య వంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

వాంకిడి, మార్చి 22 : మండలంలోని బంబారలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. చిరు ధాన్యాలు, పండ్లు, కురాగాయలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు సువర్ణ, సరితల , గర్భిణులు, బాలింత తల్లులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, మార్చి 22 : పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కర్జెల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లీ, బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలని, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, సాహెరా బేగం, అరుణరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మంగళ, వీణ, మాధవి, పాల్గొన్నారు.

రెబ్బెన, మార్చి 22 : మండలంలోని చిలకమర్రిగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్‌లు పల్లె జయప్రద, అమృతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం మౌనిక, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, ఆశ వర్కర్ రాజేశ్వరి, ఏ ఎల్ఎంసీ సభ్యులు పూదరి తారలతో పాటు పలువురు ఉన్నారు.

రోడ్డు విస్తరణకు మోక్షమెప్పుడో!

- ప్రధాన రోడ్లు ఇరుకుగా మారడంతో తప్పని తిప్పలు
- ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విస్తరణ పనులు చేపట్టాల్సిన ప్రధాన రోడ్డు

కాగజ్‌నగర్, మార్చి 22 : కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. ప్రధాన రోడ్లతో పాటు పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని రోడ్లన్నీ ఇరుకుగా మారడంతో పట్టణ ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరగడంతో చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. 20 ఏళ్ల కిందట అప్పటి జనాభా ఆధారంగా నిర్మించిన రోడ్లు ఇప్పటికి అలాగే ఉండడం గమనార్హం. రెండేళ్ల కిందట రోడ్లు, చౌరస్తాల విస్తరణ పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేసినప్పటికీ కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పాలకవర్గం, మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. కాగజ్‌నగర్ డివిజన్‌గా ఏర్పడినప్పటి నుంచి ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. వివిధ పనులు, వ్యాపార నిమిత్తం డివిజన్‌లోని ఏడు మండలాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో కాగజ్‌నగర్‌కు వస్తుంటారు. వీరి రాకతో పట్టణంలో మరింత ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 57,876 మంది ప్రజలు ఉన్నారు. 15 ఏళ్లలో జనాభా మరింత పెరిగిందని చెప్పవచ్చును. అంతే కాకుండా డివిజన్‌లోని ఏడు మండలాల్లో వివిధ శాఖలలో విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు కాగజ్‌నగర్ పట్టణం కేంద్రంగానే రాకపోకలు సాగిస్తుంటారు. పట్టణంలో ద్విచక్ర వాహనాలు, ఆటోల సంఖ్య కూడ విపరీతంగా పెరగడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో రోడ్లు, చౌరస్తాలు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విస్తరణ చేపట్టాల్సిన రోడ్లు.. చౌరస్తాలు

కాగజ్‌నగర్‌లోని ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రూ.53 లక్షలతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడర్లు నిర్మించారు. కాని రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎర్కొంటున్నారు. ఇందిరా మార్కెట్, గోల్ మార్కెట్ ప్రాంతాల్లో సైతం రోడ్డు ఇరుకుగా మారింది. ఆదివారం కాగజ్‌నగర్ వారసంత కావడంతో మరింత ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఇందిరా మార్కెట్ ప్రాంతంలో కనీసం పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనాలు నిలపడానికి కూడ ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వ్యాపారులు రోడ్డుపైనే వ్యాపార సామగ్రి విక్రయించడంతో రోడ్డు మరింత ఇరుకుగా మారుతుంది. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై వ్యాపారం నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మిల్లుకు వచ్చే లారీలతో మరింత సమస్య

కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్లుకు ముడి సరుకు తీసుకొచ్చే భారీ వాహనాలతో పట్టణ ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇరుకుగా ఉన్నా ప్రధాన రహదారిపై భారీ వాహనం వెళ్లడంతో లారీ వెనుకాలనే దుమ్ము ధూళి ఇబ్బంది, ఓవర్‌టేక్ చేయలేని దుస్థితి. 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన సెంట్రల్ లైటింగ్ భారీ వాహనాలు తగలడంతోనే ధ్వంసమైందని తెలుస్తున్నది. రెండేళ్ల క్రితం కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన సెంట్రల్ లైటింగ్ పోల్స్ భారీ వాహనాల కారణంగా అక్కడక్కడ ధ్వంసమయ్యాయి. పేపర్ మిల్లుకు ముడి సరుకు తీసుకొచ్చే భారీ వాహనాలు ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి సర్‌సిల్క్ మీదుగా మిల్లుకు దారి మల్లిస్తే పట్టణంలో కొంత ట్రాఫిక్ సమస్య తీరుతుందని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి ..

కాగజ్‌నగర్ పట్టణంలో రోడ్లు విస్తరణ పనులు చేపట్టాలి. రోడ్లు ఇరుకుగా మారడంతో నిత్యం ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నాం. అత్యవసర పనుల నిమిత్తం ట్రాఫిక్ కారణంగా ఆలస్యంగా చేరుకోవాల్సి వస్తుంది. ప్రధానంగా ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు ట్రాఫిక్ సమస్య ఉంది. అధికారులు స్పందించి పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి. ప్రధాన రోడ్డుతో పాటు పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి.

-వనమాల రాము, నాయకుడు

26న స్థాయీ సంఘాల సమావేశాలు

ఆసిఫాబాద్, మార్చి 22 : జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదిన స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సునిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాలను ఉదయం 10.30 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్థాయి సంఘం-7 (పనులు), స్థాయి సంఘం-1 (ప్రణాళిక, ఆర్థిక), స్థాయి సం ఘం-2 (గ్రామీణ అభివృద్ధి), స్థాయి సంఘం-3 (వ్యవసాయం), స్థాయి సంఘం-4(విద్య, వైద్యం), స్థాయి సంఘం-5 (మహిళా సంక్షేమం), స్థాయి సంఘం-6 (సాంఘిక సంక్షేమం) సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంబం ధితశాఖ అధికారులు ప్రగతి నివేధికలతో హాజరు కావాలని సూచించారు. స్థాయి సంఘాల సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

సీజ్ చేసిన ట్రాక్టర్ తో మైనింగ్ ఏడీ గంగాధర్

పెంచికల్ పేట్, మార్చి22: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడి గంగాధర్ అన్నారు. సోమవారం నమస్తే తెలంగాణ'ఇసుకాసురుల ఇష్టారాజ్యం'అనే కథనానికి స్పందించిన కలెక్టర్ వెంకటేష్ దౌత్రే ఆదేశాల మేరకు శుక్రవారం మైనింగ్ ఏడీ గంగాధర్ పెద్దవాగు ఇసుక రీచ్‌ను తనిఖీ చేయగా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టరును పట్టుకొని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవాగు, బొక్కి వాగు, ఉచ్చ మల్లి వాగు మరియు తదితర ప్రదేశాల నుంచి డిడి లేకుండా ఇసుక తరలిస్తే ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు సిబ్బం ది మరియు పోలీసులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సింగరేణి కార్మికుడు మృతి

రెబ్బెన, మార్చి 22: బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుడు జీవీ సత్యనారాయణ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. తోటి కార్మికుల వివరాల ప్రకారం.. సత్యనారాయణ శుక్రవారం జనరల్ షిఫ్ట్‌లో ఎలక్ట్రిషన్ విభాగంలో విధులు నిర్వహిస్తుండగా చాతిలో నొప్పితో తల్లడిల్లిపోయాడు. తోటి కార్మికులు వెంటనే ఆయనను గోలేటి సింగరేణి దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలలోని ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.

ప్లాంటేషన్లు అభివృద్ధి చేయాలి

ధర్మారం బీట్‌లో ప్లాంటేషన్ పరిశీలిస్తున్న అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్ భీంరావ్

రెబ్బెన, మార్చి 22 : సీఏఎంపీఏ స్కీంలో చేపట్టిన ప్లాంటెషన్‌లను అభివృద్ధి చేసి అటవీ విస్తీర్ణం కోసం కృషి చేయాలని సీఏఎంపీఏ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్ భీంరావ్ పేర్కొన్నారు. మండలంలోని ధర్మారం బీట్‌లో ఈ సంవత్సరం చాంపా స్కీంలో చేపట్టిన 50 హెక్టార్‌ల ప్లాంటేషన్ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్లాంటేషన్‌లో మొక్కలు పెరగటం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ విస్తీర్ణం పెరగటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఎఫ్ఆర్వో నిజాముద్దీన్, తక్కలపల్లి సెక్షన్ అఫీసర్ రవీందర్, బీట్ అఫీసర్ స్వాతి, జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

అనుమానాస్పదంగా ఒకరి మృతి

సిర్పూర్(టీ), మార్చి 22 : వనపర్తి జిల్లా జంగమయ్య గ్రామానికి చెందిన రంగపురం రాములు (45) అనే లారీ క్లీనర్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పెద్దబండ గ్రామ సమీపంలో ఈ నెల 11వ తేదీన అదృశ్యమై 21న అచ్చల్లి గ్రామ శివారులో శవమై కనిపించాడు. సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ వివరాల ప్రకారం..రంగపురం రాములు కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని చంపాపేట్‌లో నివాసం ఉంటున్నాడు. తిరుపతి రెడ్డి అనే యజమానికి చెందిన జాలా కృష్ణా అనే లారీ డ్రైవర్ వద్ద క్లీనర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ నుంచి ఛత్తీస్‌గఢ్ వెళ్లి అక్కడ ఐరన్ రాడ్ లోడ్‌ను నింపుకొని తిరిగి వస్తున్నాడు. 7న మార్గమధ్యంలో సిర్పూర్(టీ) మండలం పెద్దబండ గ్రామ సమీపంలోని లారీ రిపేర్ అయింది. దీంతో లారీ రిపేర్ చేయించుకొని తిరిగిరమ్మని లారీ యజమాని చెప్పడంతో డ్రైవర్, క్లీనర్ అక్కడే ఉన్నారు. ఇదిలా ఉండగా రాములు 11వ తేదీన పెద్దబండ గ్రామానికి వెళ్లి వస్తానని డ్రైవర్ జాలా కృష్ణకు చెప్పి వెళ్లాడు. కానీ రాములు సాయంత్రం వరకు రాకపోవడంతో డ్రైవర్ వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. దీంతో డ్రైవర్ కృష్ణతో కలిసి కొడుకు 12న పెద్దబండ సమీపంలోని పలు ప్రాంతాల్లో వెతికారు అచూకీ లభించకపోవడంతో సిర్పూర్(టీ) పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ నెల 21న అచ్చల్లిశివారులోని ఒర్రె ఒడ్డున ఓ చెట్ల పొదలో శవం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. 22న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పరిశీలించి రంగపురం రాములుదిగా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

రెబ్బెన, మార్చి 22 : మండల కేంద్రంలో శుక్రవారం కిష్టాపూర్ నుంచి రెబ్బెన వైపు వస్తున్న ఆటో, క్రేన్ ఢీ కొనగా ఆటో డ్రైవర్ మహేశ్‌కు గాయాలు అయ్యాయి. 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ సంప్రదించగా ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను పర్యవేక్షించిన ఎస్పీ సురేశ్ కుమార్

గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ పొందుతున్న పోలీస్ సిబ్బందికి భోజనం వడ్డిస్తున్న ఎస్పీ సురేశ్‌కుమార్

ఆసిఫాబాద్, మార్చి 22 : గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సురేశ్ కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. సిబ్బందితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శారీరక దారుఢ్యం కోసం శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, వెహికల్ తనిఖీల్లో తీసుకోవలసిన మెలకువలు నేర్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు , చెక్ పోస్ట్‌ల వద్ద డ్యూటీలు, వాహనాల ముమ్మర తనిఖీలు ఇతర విధుల నిర్వహణకు శిక్షణ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్, డీఎస్పీ సదయ్య, సీఐ సతీష్ , ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృషి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు ఎస్పీ సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం చౌక్ నుంచి పట్టణంలో ప్రధాన చౌరస్తాలలో పారామిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మిలిటరీ దళాలతో కలిసి పట్టణంలోని అంబేద్కర్‌చౌక్ , పొట్టి శ్రీరాములు చౌక్, వివేకనంద చౌక్, మార్కెట్ ఏరియాలో కవాతు నిర్వహించారు. అనంతరం పారామిలటరీ దళాల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి వారికి ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్‌లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ప్రజలు ఎన్నికల్లో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్, డీఎస్పీ సదయ్య, సీఐలు సతీష్, శ్రీనివాస్, చిట్టిబాబు, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

ధ్వజస్తంభ నిర్మాణానికి భూమి పూజ

పెంచికల్ పేట్, మార్చి 22 : మండలంలోని బొంబాయి గూడ ఆంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి శుక్రవారం దాతలు గణపురం సంతోష్ దంపతులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్ స్వామి, శ్రీరామ సేవా సంఘం వ్యవస్థాపకులు గణపురం వేణుగోపాల్, నాగేష్, నాగపురి గంగారం, మల్లయ్య పాల్గొన్నారు.

మద్యం అమ్మకంపై ఫిర్యాదు

కాగజ్‌నగర్, మార్చి 22: కాగజ్‌నగర్ డివిజన్‌లోని చింతల మానేపల్లి మండలంలో గూడెం మద్యం షాపులో అధిక ధరలకు అమ్ముతున్నారని గ్రామస్తులు శుక్రవారం ఎక్సైజ్ సీఐ జాన్ శ్యామూ ల్‌కు ఫిర్యాదు చేశారు. షాపుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శంకర్, దేవాజీ, గిర్మాజీ, పురుషోత్తం, ప్రభాకర్, పత్రు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

చేడువాయిలో బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

పెంచికల్ పేట్, మార్చి 22 : మండలంలోని చేడువాయి పెద్దవాగు సమీపంలో కొనసాగుతున్న గు డుంబా స్థావరాలపై శుక్రవారం కాగజ్‌గర్ ఎక్సైజ్ సీఐ శ్యాముల్ జాన్ దాడులు చేశారు. ఈ సందర్భంగా 2000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారుచేసిన క్రయవిక్రయాలుగా జరిపిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరు వ్యక్తు లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేశ్, డిటిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్‌ల సీజ్

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ల వద్ద అధికారులు

రెబ్బెన, మార్చి 22 : రెబ్బెన మండలంలోని పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుక డంప్‌లపై శుక్రవారం దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు వరుణ్‌ప్రసాద్, ప్రశాంత్ రావు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండలంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లలోని 300 ట్రిప్పుల ఇసుక, రెండు ఇసుక లారీలు, ఒక జేసీబీ సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను రెవెన్యూ శాఖ అప్పగించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తరుపరి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ నారాయణ, ఆర్ఐ ప్రేమ్‌కుమార్, పోలీస్ సిబ్బంది అశోక్, అనిల్, సంపత్ ఉన్నారు.

ఆత్రం సక్కును ఎంపీగా గెలిపించాలి

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

బెజ్జూర్, మార్చి 22 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి మడంల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బెజ్జూర్ మండలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి మెజారిటి వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ అభ్యర్థి సక్కు మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా బెజ్జూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చిన కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల వారిని ఆదుకునేలా పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఆదుకున్నారని అన్నారు. ఎంపీగా తనను గెలిపిస్తే అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పంద్రం పుష్పలత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా సమియుద్దీన్, నాయకులు సామల రాజన్న లెండ్గరి శ్యాంరావు, రాంప్రసాద్, చిప్పకుర్తి దేవాజి, నీలయ్య, విజయ నిర్మల, అమృత తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు సన్మానం

కలెక్టర్ దౌత్రేను సన్మానిస్తున్న ఆర్టీసీ డీఎం విశ్వనాథ్

ఆసిఫాబాద్, మార్చి 22 : ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పదవి బాధ్యతలను చేపట్టిన విశ్వనాథ్ శుక్రవారం కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి లను కలెక్టరేట్ భవనంలోని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సేవలు, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

అవగాహన ర్యాలీ

వాంకిడి, మార్చి 22 : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం నుంచి ఎస్‌బీఐ చౌరస్తా వరకు డ్వాక్రా సంఘం సభ్యులతో కలసి ఐకేపీ సీసీలు భీంరావ్, వేణుగోపాల్, కవిత, శ్రీదేవి, విఠల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థి దశ నుంచి పొదుపు చేయాలి

కాగజ్‌నగర్, మార్చి 22 : విద్యార్థి దశ నుంచి విద్యార్థులు పొదుపును అలవాటు చేసుకోవాలని ఈస్గం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సందీప్‌కుమార్ అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఆరెడూగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానో పాధ్యాయుడు పర్సా చంద్రశేఖర్ ఆధ్వర్యం లో 114 మంది విద్యార్థుల కు జీరో ఆకౌం ట్ ఫాంలు అందించారు. కార్యక్రమంలో మంచి ర్యాల బ్రాంచ్ ఆసిస్టెంట్ మేనేజర్ కిరణ్ వర్మ, ఫీల్డ్ ఆఫీసర్ సామ్రాట్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఎంపీడీవో, ఏపీవో

పెంచికల్ పేట్, మార్చి 22